ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
శుక్రవారం 16 ఆగస్టు 2024



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుదాం

- జవాబుదారీగా ఉందాం.. పేదలకు సేవ చేద్దాం..
- స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి.. కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు



రాయచోటి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతూ.. అధికారుల సమన్వయంతో.. ప్రజల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలుపుదామని.. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి అఖండ మెజార్టీని కట్టబెట్టారని మనం ప్రజలకు పూర్తి జవాబు దారీగా ఉందాం.. పేదలకు సేవ చేద్దామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాయచోటిలోని పోలీసు పెరేడ్ గ్రౌండులో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలకు తన సందేశాన్ని ఇచ్చారు.

త్యాగధనుల స్ఫూర్తిని కొనసాగిద్దాం

జాతిపిత మహాత్మాగాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావుపూలే, అల్లూరి సీతారామరాజు వంటి వారి స్ఫూర్తితో అన్నమయ్య జిల్లాకు చెందిన యర్రపురెడ్డి ఆదినారాయణరెడ్డి, గంగ్రాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి వంటి వాళ్ల స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని.. ఈ సందర్భంగా వారు చేసిన త్యాగాలను స్మరించుకుందాం. ఆ మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుతూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందిద్దామని తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం అందరం వినూత్న ఆలోచన చేద్దాం.. మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని తెలిపారు.

అఖండ విజయం

రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా గత ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు అఖండ విజయాన్ని అందించారని ప్రజలకు కూటమి ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. కాబట్టి ప్రభుత్వంలో భాగమైన అందరం రాష్ట్రం పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మనమంతా కష్టపడితే 2047 నాటికి ప్రపంచంలోనే మన రాష్ట్రం, మన దేశం మొదటి స్థానంలో నిలబడతాయని తెలిపారు.

ఎన్టీఆర్ భరోసా పింఛను కానుక

ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 రోజుల్లోనే రూ.7 వేల ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పండుగను ప్రారంభించి, పేదవాని ఇంటి గడపలోకే సంక్షేమ సొమ్ము అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. జూన్ 1 వరకు రూ.3 వేలు చొప్పున పింఛను అందుతుండగా మన ప్రభుత్వం ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు చేసిందని తెలిపారు. జిల్లాలో 2.22 లక్షలకుపైగా లబ్ధిదారులకు జూలై నెల దాదాపు రూ.96 కోట్లు పంపిణీ చేశామని తెలిపారు.

పేదలందరికీ ఇళ్లు

ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇంటిని నిర్మించి ఇచ్చేందుకు మన ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇకపై నూతనంగా మంజూరు చేసే ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4.30 లక్షలు లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. ఇందుకు మన ప్రభుత్వం ద్వారా అర్బన్ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వనున్నామని, ఇందుకు సంబంధించిన విధి విధానాలను ప్రభుత్వం త్వరలోనే జారీ చేయనుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో హౌసింగ్ కాలనీల్లో గృహాలు మంజూరై పూర్తి కాని పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రమాణస్వీకారం చేసిన రోజే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపీ భూయాజమాన్య హక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022)ను రద్దు చేస్తూ రెండో సంతకం చేశారని సంతకం చేశారని తెలిపారు.

ఉచితంగా ఇసుక సరఫరా

ప్రభుత్వానికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం నిర్వాహక చార్జీలతో ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ మేరకు నూతన విధి విధానాలను ప్రభుత్వం రూపొందిస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాతావరణం కారణంగా జిల్లాలో మూడు డీ సిల్టేషన్ పాయింట్ల ద్వారా దాదాపు 5.15 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచామని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ముఖ్యమంత్రి ఆదేశానుసారం ప్రజా సమస్యలను కేవలం నిబంధనల మేరకు మాత్రమే కాకుండా, మానవతా దృక్పథంతోనూ పరిష్కరిస్తున్నామని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన జూన్ నుంచి ఇప్పటి వరకు వచ్చిన 1337 అర్జీల్లో 660 సమస్యలను నాణ్యతగా పరిష్కరించామని, మిగిలిన వాటిని కూడా నిర్ణీత కాల వ్యవధిలో సమర్థవంతంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు.

కొత్త బస్సులు అందుబాటులోకి

ప్రజల సుఖవంతమైన ప్రయాణం కోసం రాష్ట్రవ్యాప్తంగా నూతన ఆర్టీసీ బస్సులను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని, జిల్లాలో ఇటీవల సూపర్ లగ్జరీ, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్ నూతన బస్సులను ప్రారంభించామని తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించడంలో భాగంగా మదనపల్లె-తిరుపతి రూట్‌లో కొత్త ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

అన్నా క్యాంటీన్లు

పట్టణ ప్రాంత పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రారంభించారని, వీలైనంత త్వరలో దశల వారీగా అన్ని ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వ్యవసాయం, అనుబంధ రంగాలు

ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా కురిశాయి. జిల్లాలో ప్రాజెక్టుల్లో నీరు చేరుతోంది. వ్యవసాయ సాగుకు ఇది ఎంతో శుభపరిణామమని, జిల్లాలో సగటు భూగర్భ జల నీటిమట్టం 2023 జూలై 3.29 మీటర్లు ఉండగా ఈ సంవత్సరం 2024 జూలై మాసానికి 0.05 మీటర్లు భూగర్భ జలమట్టం పెరిగి 3.24 మీటర్లుగా నమోదైందని తెలిపారు. నీటిని విలువైన సంపదగా భావించి నీటి సంరక్షణ చర్యల్లో అందరూ భాగస్వామ్యులు కావాలని, ఖరీఫ్, రబీ పంట కాలాల్లో వ్యవసాయ ప్రణాళిక, పెట్టుబడి వంటి వాటితో పాటు మద్దతు ధరకు వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, పంట నష్టాల తాలూకు పెట్టుబడి రాయితీ, పంటల బీమా పథకం వంటి వాటికి ఈ-పంట నమోదు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుగ్రాస, పట్టుపరిశ్రమ పంటలన్నింటినీ ఈ ఆగస్టు నుంచి ఈ-పంటలో నమోదు చేస్తారని, రైతులకు వ్యవసాయ అనుబంధ సలహాలు, సూచనల కొరకు ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ 155251 టోల్ ఫ్రీ నెంబరును ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

పరిశ్రమలు

జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా అభివృద్ధి పథంలో పయనించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.10 కోట్ల పెట్టుబడితో 1503 మందికి ఉపాధి కల్పిస్తూ 275 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పారని, సింగిల్ డెస్క్ ద్వారా 73 నూతన పరిశ్రమలకు అనుమతులను మంజూరు చేశామని తెలిపారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ- సీడీపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద దాదాపు 35 కోట్ల రూపాయల అంచనాతో మదనపల్లెలో పవర్ లూమ్ క్లస్టర్, కోడూరు మండలంలో చెక్కబొమ్మల తయారీ, క్లస్టర్‌కు సంబంధించిన కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.



సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న మంత్రి

పౌర సరఫరాలు

జిల్లాలో 5 లక్షల 5 వేల మంది రేషన్‌కార్డుదారులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని, ఇందులో భాగంగా ఆగస్టు నెలలో 7547 మెట్రిక్ టన్నుల బియ్యం, 180 మెట్రిక్ టన్నుల పంచదార కేటాయింపులు చేసినట్లు తెలిపారు.

రాయచోటి పట్టణ అభివృద్ధి

జిల్లా కేంద్రంగా ఏర్పడిన రాయచోటి పట్టణాన్ని ప్రభుత్వ సహకారంతో అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని, రాయచోటిలో చేపట్టిన క్రికెట్ స్టేడియం, శిల్పారామం, నగరవనం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం మంత్రి పలు స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్వో సత్యనారాయణ, రాయచోటి ఆర్డీవో రంగస్వామితో పాటు అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా స్వాతంత్ర్య వేడుకలు

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- సీనియర్ సిటిజన్స్‌ను సత్కరించిన మంత్రి
- ప్రగతిని ప్రతిబింబించిన శకటాలు

రాయచోటి (కలెక్టరేట్), ఆగస్టు 15: స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఉదయం రాయచోటి పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో అత్యంత కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. అనంతరం పెరేడ్ మైదానంలో కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడులతో కలసి పోలీసు గౌరవవందనం స్వీకరించారు. పోలీసు జాగిలాలు చేసిన విన్యాసాలను మంత్రి తిలకించారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రి ప్రసంగించారు. సుండుపల్లి మండలానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు యర్రపు రెడ్డి ఆదినారాయణరెడ్డి, రామాపురం మండలం సుద్దమళ్లకు చెందిన నాగమ్మను మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో వివిధ ప్రభుత్వశాఖల ప్రగతి శకటాలు అందరినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. ఈ ప్రదర్శనలో రాయచోటి మున్సిపాలిటీకి ప్రథమ బహుమతి, గ్రామీణ నీటి సరఫరా శాఖకు ద్వితీయ బహుమతి, రవాణా శాఖకు మూడవ బహుమతి లభించింది. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కలికిరి సైనిక్ స్కూల్ విద్యార్థులు, సంబేపల్లి కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులు, సుండుపల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రజలను, అధికారులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రథమ బహుమతి రాయచోటి ఏపీ ట్రైబల్ వెల్ఫేర్‌కు దక్కగా, రెండో బహుమతి సుండుపల్లె కేజీబీవీకి, కలికిరి విద్యార్థులు దక్కించుకున్నారు. తృతీయ బహుమతి సంబేపల్లె విద్యార్థులకు దక్కింది. ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే ఆ ప్రమాదం నుంచి ఎలా బయటపడాలో అనే విషయాన్ని అగ్నిమాపక సిబ్బంది సాహస విన్యాసాలతో ప్రజలకు అర్థమయ్యేలా చూపించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ కనపరిచిన అధికారులకు మంత్రి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి రూ.267.99 కోట్ల విలువైన ఆస్తులను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం డీఆర్‌డీఏ అధికారులతో కలసి డ్వాక్రా మహిళలకు చెక్కులు, వికలాంగులకు మూడుచక్రాల వాహనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్‌కలెక్టర్లు నదియాదేవి, మేఘస్వరూప్, డీపీవో ధనలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ, హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ ఏడీ శ్రీదేవి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్, హార్టికల్చర్ అధికారి రవిచంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జల్‌జీవన్ మిషన్ శకటం



ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం

దేశ రక్షణకు సమరయోధుల త్యాగాలే స్ఫూర్తి

- సీఆర్పీఎఫ్ డీఐజీ అనుపమ్ శర్మ

కలికిరి, ఆగస్టు 15: దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు అవిశ్రాంతంగా సమరయోధులు చేసిన అకుంఠిత త్యాగాలే దేశరక్షణలో పాల్గొంటున్న సైనికులకు స్ఫూర్తిదాయకం కావాలని సీఆర్పీఎఫ్ డీఐజీ అనుపమ్ శర్మ తెలిపారు. కలికిరి సమీపంలోని పాలెం కొండ వద్ద సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలోని 'ఉగ్రవాద వ్యతిరేక తీవ్రవాద నిరోధక' మూడవ శిక్షణ సంస్థ (సీఐఏటీ-3)లో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జవాన్లనుద్దేశించి ఆయన మాట్లాడారు. భారతదేశ సమగ్రతకు, వికాసానికి నక్సలిజం, టెర్రరిజం, సంఘ విద్రోహం వంటివన్నీ కలగలిసి పెనుముప్పుగా పరిణమించాయని, వీటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సీఆర్పీఎఫ్ అనేక సవాళ్లతో సంసిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అంతకు ముందు డీఐజీ జాతీయ జెండాను ఆవిష్కరించి సైనిక వందనం స్వీకరించారు. డీఐజీతోపాటు కమాండెంట్ నీరజ్‌కుమార్ పాండే, డిప్యూటీ కమాండెంట్ కె.జి.ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్లు రాకేష్ రోషన్, రవికుమార్, శివస్వామి, హనుమాన్ రామ్, సబార్డినేట్ అధికార్లు, జవాన్లు పాల్గొన్నారు. కలికిరి సైనిక్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గ్రూప్ కెప్టెన్ సిఎస్ పరదేశి జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను విస్మరించకుండా వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ సందర్భంగా పెరేడ్ గ్రౌండ్ విద్యార్థులు చేసిన మార్చ్ ఫాస్ట్‌తో జెండా వందనం, దేశ భక్తి నృత్యాలు, మార్షల్ ఆర్ట్స్, వివిధ రకాల స్కిట్‌లతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రధానంగా పరిమిత సంఖ్యలో ఉన్న బాలికలు చేసిన ప్రదర్శనలు హైలైట్‌గా నిలిచాయి. ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కలికిరి సీఆర్పీఎఫ్‌లో పతాక వందనం చేస్తున్న డీఐజీ అనుపమ్ శర్మ

దేశభక్తి స్ఫూర్తి, క్రమశిక్షణతో సేవలందించాలి : కలెక్టర్

రాయచోటి (కలెక్టరేట్), ఆగస్టు 15: దేశభక్తి స్ఫూర్తి, క్రమశిక్షణ, అంకితభావంతో ప్రజలకు పారదర్శకమైన సేవలందించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ పిలుపునిచ్చారు. గురువారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను, లక్ష్యాలను స్వీకరించి దేశభక్తి స్ఫూర్తితో అదే బాటలో పయనించాలన్నారు. దేశం మనకు ఏమి ఇచ్చిందని ఆలోచించకుండా, దేశానికి మనం ఏమి చేశాం అని మంచి ఆలోచనతో దేశ పౌరులుగా అంకితభావంతో కృషి చేయాలన్నారు. కార్యక్ర మానికి ముందు కలెక్టరేట్ అవరణంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్టు అధికారి వివేక్, డీఆర్వో సత్యనారాయణ, ఏవో నాగభూషణం, సమాచారశాఖ అధికారులు, సర్వే శాఖ ఏడీ జయరాజ్, కలెక్టరేట్లోని వివిధ శాఖల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని అవిష్కరిస్తున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

కోర్టు భవనాలను పరిశీలించిన జిల్లా జడ్జి



పీలేరు, ఆగస్టు 15: పీలేరులోని కోర్టు భవనాలను గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు పరిశీలించారు. కోర్టుల ప్రాంగణంలోని భవనాల జీవిత కాలం ముగియడంతో కోర్టులను వాటిలోనే కొనసాగించాలా లేక మరోచోటకు మార్చాలా అన్న అంశంపై నిర్ణయం తీసుకునేందుకు ఆయన భవనాలను సందర్శించారు. పాత వాటికి మరమ్మతులు చేపట్టాలా లేక పూర్తిగా తొలగించాలా అన్న విషయాన్ని స్థానిక ఆర్‌అండ్‌బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోర్టు భవనాలను పరిశీలించి సమగ్ర నివేదిక అందజేయాలని ఆయన ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. నివేదిక అందిన తరువాత తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా న్యాయమూర్తి తెలిపారు. కార్యక్రమంలో 11వ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి కె.రవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీసీ పురుషోత్తంరెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు మెడల్ అందుకున్న సీఐ సాదిక్ అలీ

పీలేరు, ఆగస్టు 15: జిల్లా ఎస్బీ విభాగంలో సీఐగా పని చేస్తున్న ఎ.సాదిక్ అలీ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక పోలీసు మెడల్ అందుకున్నారు. విజయవాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సాదిక్ అలీకి ముఖ్యమంత్రి పోలీసు మెడల్‌ను అందచేశారు.

ట్రాఫిక్ ఏఎస్ఐకి ఇండియన్ పోలీస్ మెడల్

మదనపల్లె అర్బన్, ఆగస్టు 15: మదనపల్లె పట్టణ ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న జేఎస్ఏ బాషా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్‌ను అందుకున్నారు. విజయవాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ మెడల్‌ను అందచేశారు. విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం, నిబద్ధతకు ఈ మెడల్ లభించింది. అవార్డు అందుకున్న బాషాను డీఎస్పీ కొండయ్యనాయుడు, ట్రాఫిక్ సీఐ కృష్ణయ్య అభినందించారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కడప పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న అధికారులు, ఉద్యోగులు



మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న ఫారెస్టు జిల్లా అధికారి సందీప్‌రెడ్డి | నాగేశ్వర్ రావు జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ | చాముండేశ్వరి సివిల్ సప్లయ్ ఆఫీసర్ | నాగరాజా రావు హ్యాండ్‌లూమ్స్ | బాలాంజనేయులు ఆరోగ్య శ్రీ | డాక్టర్ నాగరాజు జిల్లా మెడికల్స్ | ప్రభాకర్ రెడ్డి డీపీఓ | సుధాకర్- అదనపు ఎస్పీ | సుధాకర్ - డీఎస్పీ డీఎస్పీ | గంగాధర్ గౌడ్ - డీఆర్ఓ | కౌసర్ బాను స్పెషల్ కలెక్టర్ | శ్రీనివాస్, ఆర్‌డీఓ జమ్మలమడుగు | వెంకటేశ్వర్, ఆర్‌డీఓ పులివెందుల | చంద్రమోహన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ | వెంకటపతి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ | సరస్వతి, డీడీ సోషల్ వేల్ఫేర్ | ప్రమోద్ ... | ఇమ్రాన్ షైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్



ఎస్పీ నుంచి పోలీస్ మెడల్ అందుకుంటున్న ఏఎస్ఐ అరుణాచలం, కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, శ్రీనివాసులు, జేసీ అదితి నుంచి విజయలక్ష్మి | మాధవిలత అడల్ట్ ఎడ్యుకేషన్ | నాగరాజ, ఏడీ అగ్రికల్చర్ | మాధవ్‌ఓబుల్‌రెడ్డి వెటర్నరీ సర్జన్ | రమేష్, ఈఈ డీపీఈ | శ్రీనివాసరావు ఆర్టీసీ డీఎం బద్వేలు | శివ ప్రసాద్ అసిస్టెంట్ కమిషనర్ | ముషాన్ వలి తహసీల్దార్, సిద్దవటం | డీజీపీ మెడల్స్ అందుకుంటున్న రాంగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు | క్రిష్ణయ్య లింగాల ఎస్ఐ | రంగస్వామి, ఎస్ఐ వన్‌టౌన్ కడప | రామకృష్ణ, ఎస్ఐ ప్రొద్దుటూరు | మొయినుద్దీన్, ఎస్ఐ ముద్దనూరు | కొండారెడ్డి, ఎస్ఐ, చాపాడు | అప్పలనాయుడు ఆర్ఎస్ఐ

సమరయోధుల త్యాగాలను మరువరాదు

స్వాతంత్ర్య దినోత్సవాల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి - జిల్లా కలెక్టరు శివశంకర్, ఎస్పీ హర్షవర్ధన్

కడప (రూరల్), ఆగస్టు 15: స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ మరవరాదని వారి ఆశయ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేసి స్వాంతత్ర్య ఫలాలను అర్హులకు అందేలా చూడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి పేర్కొన్నారు. జిల్లా కోర్టులో 78వ సాతంత్ర్య దినోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జాతీయ జెండాను ఎగురవేసిన ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి మాతృభూమి కోసం స్వాతంత్ర్య సమరమోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. స్వతంత్ర భారతావనిలో న్యాయవ్యవస్థ ప్రజలకు విశిష్టమైన న్యాయసేవలను అందిస్తోందన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన న్యాయవ్యవస్థ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసేలా న్యాయాధికారులు, న్యాయవాదులు వడివడిగా ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

కడప జిల్లా కలెక్టరేట్‌లో....

కడప(కలెక్టరేట్)ఆగస్టు15: స్వాతంత్ర్య దినోత్సవాలను కడప కలెక్టరేట్‌లో కలెక్టర్ లోతేటి శివశంకర్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏఓ విజయకుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ





స్వాతంత్ర్య దినోత్సవాల్లో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ప్రధాన జడ్జి శ్రీదేవి తదితరులు - కలెక్టరేట్‌లో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ శివశంకర్

ఎస్పీ క్యాంపు కార్యాలయంలో...

కడప(క్రైం), ఆగస్టు 15: ఎస్పీ క్యాంపు కార్యాలయంలో గురువారం ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి సిబ్బందికి స్వీట్స్‌ను ఎస్పీ అందజేశారు. అలాగే కడప కేంద్ర కారాగారంలో సూపరిడెంటెంట్ ప్రకాష్ జాతీయ జండాను ఆవిష్కరించారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కేంద్ర కారాగారం సూపరిడెంటెంట్ ప్రకాష్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాయచోటి పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో మంత్రి నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులు



మంత్రి రాంప్రసాద్ రెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ, డీఆర్‌ఓ | అనిల్‌కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి | టి.భరత్‌కుమార్‌రెడ్డి, సమాచార శాఖాధికారి | నాగభూషణం కలెక్టరేట్ ఏఓ | మునిస్వామి, జిల్లా రిజిస్ట్రార్ | పురుషోత్తం, డీపీఆర్‌ఓ | జయరామయ్య, జిల్లా డ్రగ్ కంట్రోలర్ | కె.విశ్వనాథ్, జిల్లా ఎడ్యుకేషన్ అధికారి | భరత్‌చౌహాన్, జిల్లా రవాణాధికారి | దయాకర్‌రెడ్డి, ఎస్ఈ, పీఆర్ | ప్రసన్నకుమార్, ఎస్ఈ, ఆర్‌డబ్ల్యుఎస్ | శివప్రకాశ్‌రెడ్డి, డీఈఓ | హరిక్రిష్ణ, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి



ధనలక్ష్మి, డీపీఓ | సహదేవరెడ్డి, ఎస్ఈ, ఆర్అండ్‌బీ | త్యాగరాజు, ఏడీ, మార్కెటింగ్ | శివకుమార్, సమాచార శాఖ | వెంకటేశ్వరరెడ్డి, పీడీ, ఏపీఎంఐపీ | డేవిడ్ సుకుమార్, | మద్దిలేటి, పీడీ, డ్వామా | రంగస్వామి, ఆర్డీఓ, రాయచోటి | వివేక్, జిల్లా ఫారెస్ట్ అధికారి | వెంకటేశ్వర్లు, ఏడీ, సీపీఓ | పి.నరసింహ, సూపరింటెండెంట్ | శివసాయి గణేశ్, జూనియర్ అసిస్టెంట్ | కలందర్, కలెక్టర్ సీసీ | రాజేంద్రరాజు, కలెక్టర్ సీసీ



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

దొంగ అరెస్టు - బంగారు నగలు స్వాధీనం

కడప క్రైం ఆగస్టు 15: కడప నగరం నెహ్రూనగర్‌లో ఓ ఇంట్లో చోరీ చేసిన దొంగను బైపాస్ రోడ్డులోని చలమారెడ్డి పల్లి క్రాస్ వద్ద అరెస్టు చేసినట్లు కడప ఇన్‌చార్జ్ డీఎస్పీ సుధాకర్ తెలిపారు. కడప చిన్నచౌకు పోలీసు స్టేషన్‌లో గురువారం సీఐ తేజమూర్తి, ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డితో కలిసి నిందితుడి వివరాలను వెల్లడించారు. నెహ్రూనగర్ వాసి అబ్బూరి రమణ అలియాస్ అబ్బూరి వెంకటరమణ నాయుడు ప్రస్తుతం మాసాపేటలో నివాసం ఉంటున్నాడు. ఇటీవల నెహ్రూనగర్‌లోని ఓఇంట్లో తాళాలు పగుల గొట్టి బంగారు నగలు అపహరించినట్లు తెలిపారు. ఎస్పీ హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు చిన్నచౌకు సీఐ, ఎస్ఐ సిబ్బందితో నిఘా ఉంచినట్లు తెలిపారు. గురువారం నిందితుడు చోరీ చేసిన బంగారు నగలతో పారిపోతున్నట్లు సమాచారం రావడంతో నిందితుడిని అరెస్టు చేసి అతడి నుంచి 48.600గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బంగారం విలువ రూ.3.50లక్షలు ఉంటుందన్నారు.



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ సుధాకర్

కోదండరాముడి సేవలో మంత్రి నారాయణ సతీమణి

ఒంటిమిట్ట, ఆగస్టు 15: ఏకశిలా నగరి కోదండరాముడిని మంత్రి నారాయణ సతీమణి ఇందిర గురువారం మధ్యాహ్నం దర్శించుకున్నారు. వీరికి టీటీడీ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలవిరాట్టు సీతారామలక్ష్మణులకు ప్రత్యేక పూజలు నిర్వహించి రంగ మండపంలో ఆలయ విశిష్టతను, చరిత్రను తెలియజేశారు. పురాతన ఆలయాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఇక్కడి శిలాసంపుటి అద్భుతంగా ఉందని, రామాలయ అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. ఆమెకు మండల టీడీపీ నేతలు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీటీడీ అర్చకులు శ్రావణ్‌కుమార్, సిబ్బంది వినోద్, ఎంపీటీసీ సుభాన్‌బాషా, బొబ్బిలి రాయుడు, మీనిగా రమణ, మౌలాలి, వెంకటసుబ్బయ్య, సుబ్బరాయుడు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



మంత్రి నారాయణ సతీమణి ఇందిరకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

చిన్నమండెం, ఆగస్టు15: రాయచోటి- మదనపల్లె జాతీయ రహదారిపై గురువారం ఉదయం గొర్లముదివేడు క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు రెడ్డివరప్రసాద్ (44) మరణించారు. చిన్నమండెం మండలం చాకిబండ కస్బా వాసి రెడ్డివరప్రసాద్ భార్యభర్తలు ఇద్దరూ ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు. రెడ్డివరప్రసాద్ కదిరివాండ్లపల్లె ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. అయితే జెండా వందనం కోసం బయలుదేరి రాయచోటి నుంచి కదిరివాండ్లపల్లె పాఠశాలకు వెళుతుండగా గొర్లముదివేడు క్రాస్ వద్ద రెండు బైక్‌లు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.



రెడ్డివరప్రసాద్ మృతదేహం

టిప్పర్ డ్రైవర్...

సికెదిన్నె, ఆగస్టు 15: రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ పెద్దారెడ్డి చంద్రారెడ్డి (57) మృతి చెందినట్లు సికెదిన్నె పోలీసులు తెలిపారు. గురువారం తెల్లవారు జామున వేపమాను సత్రం వద్ద లారీ, టిప్పర్ ఢీకొనడంతో టిప్పర్ డ్రైవర్ మృతిచెందగా లారీ డ్రైవర్ మునియన్ కాళ్లు దెబ్బతిన్నట్లు తెలిపారు. కోనంపేట నుంచి పల్సర్ లోడుతో వస్తున్న టిప్పర్ వేపమాను సత్రం వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. క్షతగాత్రున్ని రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేశారు. మృతుడు సిద్దవటం మండలం చౌడేశ్వరీపేట వాసి.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

సికెదిన్నె, ఆగస్టు 15: అనుమానాస్పద స్థితిలో సిద్ధం నరేష్ (43) మృతిచెందాడు. కడప మరియాపురం వాసి నరేష్ అతని మిత్రులు శ్యాం, దినేష్‌తో కలిసి బుగ్గలేటిపల్లె శ్మశానం వద్ద సమాధికి పెయింట్ వేసేందుకు వచ్చి మద్యం తాగిన అనంతరం వారి మధ్య ఏమి జరిగిందో తెలియదు కానీ నరేష్ మృతిచెందాడు. మృతుడి శరీరంపై స్వల్ప గాయాలున్నట్లు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

ఉద్యోగులకు స్థానచలనం కలిగేనా?

● పాతుకుపోయిన పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు

పెండ్లిమర్రి, ఆగస్టు 15: రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ప్రజలతో సంబంధం ఉండే శాఖలో సాధారణ బదిలీలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగుల బదిలీ ప్రక్రియలో భాగంగా ఐదేళ్లు ఒకేచోట ఉద్యోగం చేస్తున్న వారిని, మిగిలిన చోట్ల పరిపాలనా పరమైన అవసరాల మేరకు బదిలీ చేసేందుకు వీలుంటుంది. ఈ బదిలీల కోసమే గ్రామ సభలను కూడా ప్రభుత్వం వాయిదా వేసింది. మండలంలో కొన్నేళ్లగా కొందరు అధికారులు ఇక్కడే తిష్ట వేసి ఉన్నారు. పార్టీలు మారిన ఐదేళ్లలో మారిన వీరు మాత్రం ఏదో ఒక మండలస్థాయి నేతను పట్టుకుని ఇక్కడే ఉంటున్నారు. కొందరు పంచాయతీ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ అధికారులు ఇక్కడే పాతుకుపోయారు. చాలా మంది అధికారులు కడప నగరంలో నివాసం ఉండడంతో పెండ్లిమర్రి మండలం వారికి ప్రయాణానికి అనుకూలంగా ఉండడంతో ఏదో ఒక నిబంధనో మండలంలోని పంచాయతీలు మారుతూ ఇక్కడే తిష్ట వేశారు. కొందరు మండలస్థాయి అధికారులు కూడా ఏళ్ల తరబడి ఇక్కడే ఉంటున్నారు. చివరికి డిప్యుటేషన్‌పై కూడా కొందరున్నారు. పరిపాలన గాడిలో పడాలంటే ఈబదిలీల్లో ఐదేళ్ల దాటిన అధికారులను మరోచోటికు బదిలీ చేసి కొత్త అధికారులు ఇక్కడకు వస్తే పరిపాలన గాడిన పడుతుందని మండల ప్రజలు కోరుకుంటున్నారు. వైసీపీ పాలనలో ఇక్కడ పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగులు ఆ పార్టీకి వన్‌సైడ్ చేశారు. ఇపుడు అధికారం మారింది. యువనేత ఎమ్మెల్యేగా రావడంతో మండల ప్రజలు ఇప్పుడున్న అధికారులను ఇక్కడ నుంచి బదిలీచేసి కొత్తవారిని తెచ్చుకుని ప్రజా పరిపాలన తెస్తాడని ఎమ్మెల్యేపై మండల ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలతో అంటకాగిన ఉద్యోగులను ఈ బదిలీల్లో వేరే చోటకు పంపాలని కోరుకుంటున్నారు. ఈ అధికారులే ఉంటే మళ్లీ ప్రజల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారవుతుందన్నారు. లీడర్లు కూడా ఆలోచించి సమర్థవంతమైన అధికారులకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు అధికారులను కోరుతున్నారు.

మందుబాబుల హల్‌చల్

ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్న మద్యం బాటిల్లు
పొలాల్లోకి వెళ్లేందుకు భయపడుతున్న రైతులు

పులివెందుల టౌన్, ఆగస్టు 15: మందుబాబులు మద్యం మత్తులో హల్‌చల్ చేస్తున్నారు. పచ్చని పంట పొలాలను అడ్డాగా మార్చుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మద్యం మత్తులో తాగిన మందు సీసాలను పంటపొలాల్లోకి విసురుతున్నారు. దీంతో పొలాల్లోకి వెళ్లాలంటేనే రైతులు, మహిళలు, కూలీలు బెంబేలెత్తుతున్నారు. పట్టణంలో కూడా మందు షాపులు సమీపంలో ఉన్న ప్లాట్లలో, మెయిన్ రోడ్డు వెంబడి ఎక్కడ పడితే అక్కడ మద్య సీసాలు దర్శనమిస్తున్నాయి. స్థానికులు, రైతులు పలుమార్లు సమస్యను పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో మందుబాబుల ఆగడాలకు అడ్డుఅదుపులేకుండా పోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా ఇష్టానుసారంగా పట్టణంలో ఎక్కడపడితే అక్కడ మద్యం సేవిస్తూ మద్యం సీసాలను పగులగొట్టి పడేస్తున్నారు. పట్టణంలోని ఎన్టీఓ కాలనీ, చిన్నకొండారెడ్డి కాలనీ, రాజారెడ్డికాలనీ ప్రాంతాల్లో సమీపంలో వైన్‌షాపులు ఉండడంతో ఈ అరాచకాలు ఎక్కువ అవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పాడబడిన భవనాలు, బావుల వద్ద మందుబాబులు నిత్యం మందుతాగుతూ పగలు రాత్రి తేడా లేకుండా మత్తులో మునిగి తేలుతున్నారు. మద్యం సీసాలను పంటపొలాల్లోకి విసిరి వేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే మద్యం మత్తులో దాడులకు పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆదివారం మందుబాబుల తాకిడి మరింత ఎక్కువగా ఉంటోందని రైతులు చెప్పుకొచ్చారు. బ్యాచ్‌లు బబ్యాచ్‌లుగా మందు తాగుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మందుబాబులు పగులగొట్టిన మందుబాటిల్లు

సమరయోధునికి సన్మానం

చెన్నూరు, ఆగస్టు 15: దేశం కోసం దేశానికి స్వాతంత్ర్యం రావడం కోసం తన వంతు బాధ్యత పోషించిన 104 ఏళ్ల స్వాతంత్ర్య సమరయోధుడు బాల యల్లారెడ్డిని చెన్నూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వంశీక్రిష్ణ కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వంశీక్రిష్ణ మాట్లాడుతూ ఇలాంటి గొప్పవాడిని సత్కరించుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని, వారి స్ఫూర్తి, వారి సలహాలు, సూచనలు మాలాంటి యువ వైద్యులకు ఎంతో అవసరమని సమరయోధుడు జీవించి ఉన్నంతకాలం ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. గొప్పగొప్ప నేతలు, పెద్దలు ఆయనను మరిచినా పీహెచ్‌సీ వైద్యాధికారి సన్మానించడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది మునిరెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.



సమరయోధుడు బాలయల్లారెడ్డిని సన్మానిస్తున్న వంశీక్రిష్ణ

'మరో పోరాటానికి సిద్ధం కావాలి'

వేంపల్లె, ఆగస్టు 15: ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని రాజ్యసభ మాజీ సభ్యుడు నర్రెడ్డి తులసిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వేంపల్లెలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఆకలి చావులు ఉండేవని, విద్య, వైద్య, రవాణా, మౌలిక సదుపాయాలు ఉండేవి కావన్నారు. పారిశ్రామికంగా గుండుసూది కూడా తయారుచేసుకోలేని స్థితిలో ఉండేవారమన్నారు. ప్రస్తుతం బీజేపీ పాలనలో రాజ్యాంగ పునాదులు కదులుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. అందువల్ల మరో స్వాతంత్ర్య పోరాటానికి ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు సంసిద్ధం కావాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి

●మరో ఇద్దరికి తీవ్రగాయాలు

మదనపల్లె అర్బన్, ఆగస్టు 15: నీరుగట్టువారి పల్లె వద్ద అనంతపురం- చెన్నై జాతీయ రహదారిలో గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో నరసింహులు (27) మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గెజ్జలకుంట వాసి వెంకటరమణ కుమారుడు నరసింహులు కురబల కోట మండలం సర్కారుతోపు బండపల్లెకు చెందిన దినేష్, తిరుమలప్ప బైక్‌లో వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీ కొట్టడంతో బైక్‌పైన ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే జిల్లా అస్పత్రికి తరలించగా నరసింహులు మృతి చెందగా మిగిలిన ఇద్దరికి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ చాంద్‌బాషా తెలిపారు.

విద్యార్థినికి నగదు ప్రోత్సాహం

నందలూరు, ఆగస్టు 15: నందలూరు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచిన సుల్తానా సుఫియాకి రూ.5 వేల నగదు బహుమతి రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకుడు యల్లటూరు శ్రీనివాసరాజు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు, క్రమశిక్షణ ఆవశ్యకత తెలుసుకుని విద్యార్థులు అందరూ పోటీపడి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, స్కూల్‌కమిటీ చైర్మన్ ఉపేంద్ర, మాజీ జడ్పీటీసీ శివరామరాజు, నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, నందలూరు సర్పంచ్ సుభాషిని, టీడీపీ నాయకులు రాము, టీడీపీ సుబ్రమణ్యం, బీజేపీ నాయకుడు మస్తానయ్య, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతం

ఒంటిమిట్ట, ఆగస్టు 15: ఆంధ్రా అయోధ్యగా పేరుగాంచిన కోదండరామాలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా వరలక్ష్మీవ్రతాన్ని టీటీడీ అర్చకులు, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్దఎత్తున హాజరై అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆలయ అర్చకులు వీణారాఘవాచార్యులు తెలిపారు.

మానవతా విలువలు నేర్చుకోవాలి

చిట్వేలి, ఆగస్టు 15: విద్యార్థి దశ నుంచే మానవతా విలువలు నేర్చుకుని సమాజంలో ఆపన్నులకు సహాయం అందించాలని పద్మావతి సొసైటీ అధినేత మాదినేని సురేష్‌బాబు అన్నారు. ఈ మేరకు గురువారం స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమస్థానం సాధించిన శ్రీసంజనసౌమ్యకు రూ.10 వేలు, పాఠశాల విద్యార్థి మెడికల్ సీటు సాధించిన హబీబ్ బాషాకు రూ.5 వేలు, మానవతా స్వచ్ఛంద సేవాసంస్థకు రూ.10 వేలు, చిట్వేలి హెల్ప్‌లైన్ సంస్థ రూ.10 వేల చెక్కును సంస్థ బాధ్యులకు అందించారు.

శ్రీ అన్నమాచార్యలో జెండా వందనం

రాజంపేటటౌన్, ఆగస్టు 15: శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ మోదుగుల పెంచలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న పెంచలయ్య

ఆర్వో ప్లాంటు ప్రారంభం

పెనగలూరు, ఆగస్టు, 15: మండల కేంద్రమైన పెనగలూరు గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలో నర్సింగరాజపురం గ్రామానికి చెందిన వై.భాస్కర్‌రావు ఆర్వో వాటర్‌ప్లాంటును నిర్మించారు. దీని ప్రారంభోత్సవానికి గురువారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ్‌నాయుడు హాజరై ప్రారంభించారు.

కర్నూలు రేంజి డీఐజీని కలిసిన వేమన సతీష్

రాజంపేట, ఆగస్టు 15: కర్నూల్ రేంజి డీఐజీ కోయా ప్రవీణ్‌ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేమన సతీష్ గురువారం కలిశారు. స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా డీఐజీని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.


డీఐజీ కోయా ప్రవీణ్‌తో వేమన సతీష్

పారిశుధ్య కార్మికులకు సన్మానం

చిట్వేలి, ఆగస్టు 15: స్వాతం త్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చిట్వేలి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. గురువారం ఉదయం పంచాయతీ కార్యాలయంలో సర్పంచి లక్ష్మీ, ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయం ప్రారంభం

రాజంపేటటౌన్, ఆగస్టు 15: రాజంపేట పట్టణంలో గురువారం టీడీపీ రూరల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బనరసయ్యనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండల ఉపాధ్యక్షుడు రామనరసింహులు ప్రారంభించారు. రాజంపేట మండల టీడీపీ నాయకులు విజయ్‌చంద్, సుబ్రమణ్యం నాయుడు, రాష్ట్ర టీడీపీ బీసీ నాయకుడు కుమార్, రెడ్డయ్యనాయుడు, సురేంద్ర నాయుడులతో పాటు పట్టణ, రూరల్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





ఎస్పీ కార్యాలయంలో జెండావందనం చేస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, రాయచోటి కోర్టులో జెండావందనం చేస్తున్న జిల్లా ఐదవ అదనపు జడ్జి కృష్ణన్ కుట్టి, రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్ నిధియాదేవి, నందలూరు కోర్టులో జాతీయజెండాను ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి భార్గవి

రాయచోటిటౌన్, ఆగస్టు 15: రాయచోటి పట్టణంతో పాటు మండల పరిధిలోని వాడవాడలా జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మల్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుల్లారెడ్డి, కోర్టులో జిల్లా ఐదవ అదనపు జడ్జి కృష్ణన్‌కుట్టి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వాసుబాబు, ఐసీడీఎస్ కార్యాలయంలో పీడీ శశికళలు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో రోటరీక్లబ్ డిస్ట్రిక్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ పబ్బిసెట్టి సురేశ్‌కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ ఎస్‌కే హుస్సేన్‌లు జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అల్లాబకాష్ జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే పట్టణంతో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

రాజంపేట: రాజంపేట పట్టణంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ వైఖోమ్ నిధియాదేవి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారులు ప్రత్యేక కవాతు నిర్వహించారు. ఉత్తమ అధికారులకు సబ్‌కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. రాజంపేట టీడీపీ కార్యాలయ ఆవరణంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, ఈ స్వాతంత్ర్య ఫలాలు పూర్తిగా అందరికీ అందాలంటే సీఎం నాయకత్వంలోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్యనాయుడు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎన్వీ రమణ, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నూరు సుధాకర్, పార్లమెంట్ లీగల్‌సెల్ అధ్యక్షుడు టి.లక్ష్మీనారాయణ, పట్టణ మాజీ అధ్యక్షుడు సంజీవరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లునాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు షామీర్‌బాషా, డాక్టర్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాంబాబు, జనసేనపార్టీ పార్లమెంట్ కార్యాలయంలో శ్రీనివాసరాజుతో పాటు అన్ని కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని గురువారం అర్ధరాత్రి వేళ పట్టణంలోని ప్రధాన రహదారిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో జాతీయ జెండాను పురవీధుల్లో ఊరేగిస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున యువకులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు: స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అన్ని శాఖల అధికారులు వారి, వారి కార్యాలయాల వద్ద దేశ మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ ఇన్‌ఛార్జ్ ముక్కా రూపానందరెడ్డి, కూటమి నాయకులు కలసి రైల్వేకోడూరు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వరనాయుడు, టీడీపీ నాయకులు రెడ్డయ్యనాయుడు, వెంకటరమణ, రమేష్‌బాబు, హరి, మౌల, హేమరాజ్, నవీన్, మహిళా నాయకురాళ్లు బాలు ఇందిరమ్మ, వాణి పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీప్రసన్న, పోలీసుస్టేషన్‌లో సీఐ కేవీ కొండారెడ్డి, కోర్టులో జడ్జీ ఫైజున్నీసా, మండల విద్యాశాఖ కార్యాలయంపై ఎంఈఓ చక్రేనాయక్, వ్యవసాయ కార్యాలయంలో ఏడీ జయరాణి, మోడల్ స్కూల్‌లో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మణి, విశ్వనాథ, టీడీపీ మండల యువనాయకుడు మాజీ ఎంపీటీసీ మదన్‌మోహన్, అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ పరిమళ, కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ప్రిన్సిపల్ నాగలక్ష్మి, కమ్యూనిటీ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ నీలోఫర్‌బేగం, తదితర చోట్ల జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివశంకర్‌రెడ్డి, వైస్ చైర్మన్, చలపతి, రాష్ట్ర దళితవేదిక ఉపాధ్యక్షుడు, ఓబులేసు, హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, రమణమ్మ, రామంజనేయులు పాల్గొన్నారు.

రామాపురం: మండలంలో ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, తహసీల్దార్ రామాంజనేయులు, ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆదర్శ పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలలో, డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఆయా ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో, అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్రమణ, సర్పంచ్ ధనలక్ష్మి, నాగభూషణ్, అంజనేయులు, రామాంజనేయులు, రవిశంకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు శివయ్య, ఎంఎల్ వెంకట్రామిరెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలివీడు: మండలంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భాగ్యలత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రామకృష్ణతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేయగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జెండాను ఎగురవేశారు.

సంబేపల్లె: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలపై గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు ఆవుల నాగశ్రీలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. సంబేపల్లె తహసీల్దార్ వెంకటేశ్, ఎస్‌ఐ భక్తవత్సలం తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

ఉత్తమ సేవా పురస్కారాలు

ఉత్తమ సేవకు ప్రతిఫలంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ అందించిన పలువురికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్‌లు ఉత్తమ సేవా పురస్కారాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. మండలంలోని సంబేపల్లె పీహెచ్‌సీలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రవిశంకర్‌కు ఉత్తమ హెల్త్ అసిస్టెంట్‌గా అవార్డు, ప్రశాంసాపత్రాన్ని అందజేశారు. సంబేపల్లె జడ్పీ హైస్కూల్‌లో జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఓబుల్‌రెడ్డికి జిల్లాలో సైన్స్ అధికారిగా ఉత్తమ సేవలు అందించినందుకు ప్రశంసాపత్రం అందుకున్నారు.

రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్‌ల చేతుల మీదుగా స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ నరసింహారెడ్డి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.

చిన్నమండెం: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలను కన్నుల పండుగగా చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అలాగే ఏపీ మోడల్ స్కూల్‌లో ఎంపీడీవో దివ్య పాల్గొని వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఓబులవారిపల్లె: మండల కేంద్రంలోని ప్రభుత్వ భవనాల సముదాయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పాల్గొన్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరై స్వాతంత్ర్య సమరయోధుల విజయాలను నెమరవేసుకున్నారు. అలాగే కస్తూర్బా స్కూల్, చిన్నఓరంపాడు జడ్పీ హైస్కూల్లో యువ నాయకుడు ముక్కా సాయివిశాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, బాక్సులు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దారు, పీర్‌మున్నీ, ఎంపీడీవో విజయ్‌రావు, ఎంపీపీ నాగమ్మ, పోలీసు సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్ వల్లీకి ప్రశంసలు

మండలంలోని ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎస్.ఖాదర్‌వల్లి ఉత్తమ ప్రశంసలు అందుకున్నారు. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఇప్పటికి ప్రభుత్వం నుంచి పలు అవార్డులు, 80 క్యాష్ రివార్డులు అందుకున్నారు.

చిట్వేలి: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం గట్టుమీదపల్లె పాఠశాలలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జెండా ఆవిష్కరించి వందనం సమర్పించారు. అలాగే ఎంపీడీవో శివరామిరెడ్డి, ఎస్‌ఐ సుధాకర్, తహసీల్దారు సుమణి, ఎంఈవోలు కోదండ నాయుడు, ఈశ్వరయ్యలు, కూటమి నేతలు, కరస్పాండెంట్లు నరేష్, రెడ్డయ్య తదితరులు ఆయా కార్యాలయాల్లో జెండాలు ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో బాలు రామాంజనేయులు, లారీ సుబ్బరాయుడు, వెంకటరెడ్డి, లాయర్‌బాలాజీ, నాగార్జున, బాలక్రిష్ణ, నరసింహ, నరసింహ, శంకర్‌రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందలూరు: మండలంలో జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో జడ్జి కె.భార్గవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సౌభాగ్యమ్మ అధ్యక్షతన, మండల ఉపాధ్యక్షులు అనుదీప్, భావనలు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు అమర్‌నాథ్, స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ అబ్దుల్‌జహీర్, పీహెచ్‌సీలో డాక్టర్ శరత్‌కమల్, కార్తీక్ విశ్వనాథ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీదేవి, అలాగే అన్ని పంచాయతీ కార్యాలయాల్లో, సచివాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అధ్యాపకులు తమ సిబ్బందితో కలిసి ఘనంగా జతీయ జెండాను ఎగురవేశారు.

ఒంటిమిట్ట: మండలంలో స్వాతంత్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రమణమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రెడ్డయ్య, ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ హిమశ్వేత, పశువైద్యశాలలో డాక్టర్ ఉమా, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో జాతీయజెండా ఎగురవేసి స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు.

సిద్దవటం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. దీంతో జాతీయ జెండా రెపరెపలాడింది. మండల కేంద్రమైన సిద్దవటం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మురాషావలి పతాకాన్ని ఎగురవేశారు. అటవీ శాఖ కార్యాలయంలో రేంజి అధికారి కళావతి, డిప్యూటీ రేంజి అధికారి ఓబులేశు జాతీయ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. పోలీసుస్టేషన్‌లో పోలీసులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సిద్దవటం కోర్టు ఆవరణంలో జడ్జి బి.గాయత్రి పతాకాన్ని ఎగురవేశారు.

పెనగలూరు: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలను స్థానికులు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు సీహెచ్ ఇంద్రాని, మండల పరిషత్‌లో ఎంపీపీ కొండూరు సౌందర్య, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో పవన్‌కుమార్, ఐకేపీ కార్యాలయంలో ఏపీ నిరంజన్‌కుమార్, తదితర చోట్ల మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు.


రైల్వేకోడూరులో జెండాలతో ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, రూపానందరెడ్డి తదితరులు


రాజంపేట టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బాలసుబ్రమణ్యం


ఒంటిమిట్ట తహసీల్దారు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దారు రమణమ్మ


చిన్నమండెంలో జెండా ఎగురవేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్‌రెడ్డి


గాలివీడు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో జెండాను ఎగురవేస్తున్న ఎస్‌ఐ రామకృష్ణ



లక్కిరెడ్డిపల్లెలో భరతమాత వేషధారణలో విద్యార్థులు

పేద ప్రజలకు ఖరీదైన వైద్యం: ఎమ్మెల్యే

రైల్వేకోడూరు, ఆగస్టు 15: పేద ప్రజలకు ఖరీదైన వైద్యం అందుబాటులో ఉందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. గురువారం రైల్వేకోడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో హృదయ రక్ష కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటుకు గురైన వారికి ఆస్పత్రిలో రూ.45 వేలు విలువ చేసిన సూది మందును వేస్తారన్నారు. దీనివల్ల గుండెపోటుకు గురైన వారిని వెంటనే కాపాడేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఇది రోగులకు వరప్రదాయనిగా ఉంటుందన్నారు. ఈ ఇంజక్షన్‌ను పేద ప్రజల కోసమే ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రజల అవసరాలు తీర్చడంలో మెరుగైన పాలన అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ ముక్కా రూపానందరెడ్డి, కూటమి నాయకులు సంగరాజు రవికుమార్‌రాజు, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, వైద్యులు డాక్టర్ బ్రహ్మకుమారీ, హరిక్రిష్ణ, సాయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహావిష్కరణ

పెనగలూరు, ఆగస్టు, 15: మండలంలోని ఈటమాపురం గ్రామం రాచపాలెంలో గురువారం గ్రామ పెద్దల అధ్యక్షతన యూత్ సభ్యుల సహకారంతో అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బి.వెంకటరామరాజు, పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రతాప్‌రాజు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్రమణ్యంనాయుడు, పార్లమెంట్ బీజేపీ యువ నాయకులు మహేష్‌రాజు, గాలివీడు శ్రీనివాసరాజు, రాజంపేట పట్టణ అధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, బి.వెంకటరమణరాజు, స్థానిక సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, భాకరాపేట సర్పంచ్ ప్రతాప్, రాజంపేట మండల పార్టీ అధ్యక్షుడు ఆర్.సతీష్‌కుమార్‌రాజు పాల్గొన్నారు.


విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జగన్‌మోహన్‌రాజు తదితరులు

తహసీల్దారుగా అమర్‌నాథ్ బాధ్యతలు

నందలూరు, ఆగస్టు 15: మండల తహసీల్దారుగా అమర్‌నాథ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల ముందు మండలంలో పనిచేస్తున్న మహబూబ్‌బాషా కలసపాడుకు వెళ్లడంతో కడప జిల్లా వల్లూరు తహసీల్దారుగా పనిచేస్తున్న అమర్‌నాథ్ నందలూరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

అన్నదాన సత్రానికి రూ.50 వేల విరాళం

రైల్వేకోడూరు, ఆగస్టు 15: మండలంలోని కె.బుడుగుంటపల్లెలో వెలసి ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదాన సత్రానికి కుప్పసాని రఘునాథరెడ్డి, సుబ్బలక్షుమ్మలు గురువారం రూ.50 వేలు విరాళం ఇచ్చారు. ఈ మేరకు ఆలయ ధర్మకర్త అదునుకోట నరసింహులుకు అందజేశారు. సత్రానికి దాతలు ముందుకు రావాలని నరసింహులు కోరారు. ఈ కార్యక్రమంలో రఘునాథరెడ్డి కుమార్తె సుజాత, కుమారులు ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా శ్రీనివాసులు బాధ్యతలు

సుండుపల్లె, ఆగస్టు 15: సుండుపల్లె మండల నూతన ఎస్‌ఐగా శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ ఎస్‌కేయం హుస్సేన్‌ను కడప టూ టౌన్‌కు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. బదిలీపై వచ్చిన ఎస్‌ఐ శ్రీనివాసులు స్టేషన్ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఏఎస్‌ఐ శ్రీనివాసులుకు అవార్డు

సిద్దవటం, ఆగస్టు 15: స్థానిక పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్‌ఐ శ్రీనివాసులు అందించిన విశిష్ట సేవలను గుర్తించి గురువారం కడప పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో డీజీపీ కమాండేషన్ డిస్క్ అవార్డు, మెడల్ అందజేశారు. రాష్ట్ర న్యాయ మైనార్టీశాఖ మంత్రి ఎస్‌ఎండీ ఫరూఖ్, కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చేతుల మీదుగా అందుకున్నారు.

PUBLIC NOTICE

The General Public / Financial Institution/Banks/NBFIs are hereby informed by M/s Anhdra Pradesh State Financial Corporation, Kadapa Branch that M/s J.M. Micro Pulverisers, a partnership firm represented by its Parnters. 1) Sri Bandi Jakaraiah, S/o Late Bandi Devadas, Aadhar No. 6724 6790 3811, 2) Smt. Bandi Marthamma W/o B. Jakaraiah, Aadhar No. 978 5755 7059. Both aer residents of D.No. 1/439, Ashok Nagar, kadapa, YSR District and Unit-1 (Existing) situated at D.No. 8/38, Sy.No. 618/4, mamillapalli (V), C.K.Dinne (M), YSR District and unit-2 (Proposed) situated at Sy.No. 435/1a1-A, Nekanapuram Village, Sidhout Mandal, YSR District has agreed to offer the leasehold interest in Primary Security property and Sri Bandi Jakaraiah, S/o Late Bandi Devadas has agreed to offer the freehold interest in Collateral Security Property by way of Regd. Memorandum of deposit of title deeds in faour of Andhra Pradesh State Financial Corporation, Kadapa Branch against the Term Loan of Rs.230.00 lakhs, sanctioned to M/s J.M. Micro Pulversiers, a partnership firm represented by its Partners 1) Sri Bandi Jakaraiah S/o Late Bandi Devadas, Aadhar No. 6724 6790 3811, 2) Smt. bandi Marthamma W/o B. Jakaraiah, Aadhar No. 9078 5755 7059. Both are residents of D.No. 1/439, Ashok Nagar, Kadapa, YSR District and Unit-1 (Existing) situated at D.No. 8/38, Sy.No. 618/4, Mamillapalli (V), C.K.Dinne (M), YSR District and Unit-2 (Proposed) situated at Sy.No. 135/1a1-A, Nekanapuram Village, Sidhout Mandal, YSR District under General Loan Scheme for setting up a Ball Mill Plant for manufacture of Paint and Pharma Grade Baryte Powder. The absoulte owners of Primary and Collateral Security properties cum Sureties are entitled to the schedule property by virtue of 1. Regd. Lease deed Dt. 09.08.2024, Doc. No. 2197/2024, 2. Regd. Sale Deed dt. 28.12.2016, Doct. No. 1178/2016 and Link Documents which were registered in the office of Sub-Registrar, Sidhout, YSR Kadapa Disrict. Except these documents, they ae not having any other documents for the scheduled Primary and Collateral Security Properties and the above mentioned is the absolute and sole owners of the below mentioned primary and collateral Security properties. Hence anyone having any claim, interest, right or known or unkonwn priorities, charges over the schedule property or anyone having any objection for this proposed mortgage may kindly intimate the undesigned in writing with supportive documents within Seven Days from the date of publication of this notice. Else it will be deemed that, there are no objections and this property will be construed as having clear, valid marketable and absolute title and will be taken for mortgage and subsequent objections, Claims if any will not be entertained/binding to us. **SCHEDULED OF PRIMARY SECURITY PROPERTY:** Leasehold interest in Land admeasuring Ac. 2.75 Cents or 133.10 Sq. yards, covered bySy.No. 435-1a1-A, situated at Nekanapuram Village and Gramapolam, Sidhout Mandal YSR District bounded by East ; Bhkarapetea to Sidhout Road, West : Land belongs to Revenue Department, North : Others Land, South : Land belongs to Patan Amzad Khan, together with Buildings Constructed / to be constructed there on with all easement Rights. **SCHEDULE OF COLLATERAL SECURITY PROPERTY** : Freehold interest in all that peice and parcel of Land admeasuring Ac. 2.75 Cents or 133.10 Sq. yards, covered bySy.No. 435-1a1-A, situated at Nekanapuram Village and Gramapolam, Sidhout Mdl YSR Dt bounded by East ; Bhkarapetea to Sidhout Road, West : Land belongs to Revenue Department, North : Others Land, South :Land belongs to Patan Amzad Khan, together with Buildings Constructed / to be constructed there on with all easement Rights.

Place: Kadapa
Date: 13.08.2024

BRANCH MANAGER,
A.P.STATE FINANCIAL CORPORATION, PLOT NO.E1,
PHASE-II, INDUSTRIAL ESTATE,KADAPA-516004
PHONE NO.: 08562-295765

ఉత్తమ సేవలకు పురస్కారం

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రశంసాపత్రాలు అందుకుంటున్న వారు..



ఎస్.రాజశేఖర్, డ్వామా పీడీ



ఎస్.మనోజ్ రెడ్డి, పలమనేరు ఆర్డీవో - సి.అరుణ్‌కుమార్, ఎంఎస్, జీహెచ్ - ప్రభావతిదేవి, డీఎంహెచ్‌వో



ఎన్.ప్రభాకర్, పశుసంవర్ధకశాఖ జేడీ - గౌస్ బాషా, జిల్లా సర్వే అధికారి - హరీష్, ఎల్డీఎం



సాంబశివరెడ్డి, సీపీవో - లక్ష్మి, డీపీవో - విజయకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ - మహేష్‌కుమార్, ఐరాల తహసీల్దార్ - జి.వాసు, ప్రకృతి వ్యవసాయ సంఘం ప్రాజెక్టు మేనేజరు - గోవిందయ్య, పశుసంవర్ధకశాఖ డీడీ, పుత్తూరు - శ్రీనివాస నాయుడు, ఏడీ, సోమల - రూపాసుందరి, ఏడీ, వెదురుకుప్పం - విజయలక్ష్మి, ఏపీఐఐసీ జోనల్ ఆఫీసు మేనేజర్ -రాజేంద్ర బాబు, ఏఈ, ఎస్పీడీసీఎల్, చిత్తూరు



సి.మురళి, ఆర్టీసీ కండక్టర్, చిత్తూరు-2 డిపో - టి.డి.నాయుడు, కండక్టర్, చిత్తూరు-1 - వి.డి.ప్రసాద్, ఆర్టీసీ కండక్టర్, పుంగనూరు - రవిక్రిష్ణ కుమార్, జీఎస్టీవో, చిత్తూరు-2 సర్కిల్ - హరిప్రసాద్, ఏఈవో, వాణిజ్యపన్నులశాఖ, చిత్తూరు - రణవీర్, ఈటీఏ, వాణిజ్య పన్నులశాఖ, చిత్తూరు-1 సర్కిల్ - సుబ్రహ్మణ్యం, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ - ఎ.సుదర్శన్, ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ - ఎస్.ప్రభాకర్, ఏవో, డీఆర్డీఏ - కె.ఉమావాణి, డ్వామా ఏపీడీ, చిత్తూరు



రాజశేఖర్ నాయుడు, ఏపీడీఏ, ఎస్పీఏసీ, చిత్తూరు - కృష్ణయ్య, పీఏ టు ఈఈ, నేషనల్ హైవే - ప్రసన్న వెంకటేష్, ఏఈఈ, నేషనల్ హైవే, సెక్షన్-2 చిత్తూరు - వై.మంజుల, ఏఈఈ, నేషనల్ హైవే, సెక్షన్-2 పలమనేరు - గురునాథరెడ్డి, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు - ఆంజనేయులు, ఎక్సైజ్ ఎస్ఐ, చిత్తూరు - వెంకటేశులు, ఎక్సైజ్ ఎస్ఐ, చిత్తూరు - రామ్మోహన్, జిల్లా మత్స్యశాఖ అధికారి - శ్రీనివాసరావు, హౌసింగ్ ఈఈ, చిత్తూరు - రమేష్‌రెడ్డి, హౌసింగ్ డీఈఈ, చిత్తూరు.



రమణబాబు, ఫ్యాక్టరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు - డి.గోపి, ఇరిగేషన్ ఏఈఈ, చిత్తూరు - ఎన్‌సీ విక్రమ్, ఇరిగేషన్ ఏఈఈ, చిత్తూరు - ఎన్.వెంకటయ్య, ఇరిగేషన్ ఏఈఈ, చిత్తూరు - ఓంకార్‌రావు, కార్మికశాఖ జిల్లా అధికారి - మధుబాబు, కార్మికశాఖ సహాయ అధికారి, పుంగనూరు - కె.శిరీష, మెడికల్ ఆఫీసర్, లెప్రసీ & ఎయిడ్స్, చిత్తూరు - రవికుమార్, పారామెడికల్ ఆఫీసర్, లెప్రసీ, చిత్తూరు - శిరీష, జిల్లా కోఆర్డినేటర్, ఆర్బీఎస్‌కే - బాబు రెడ్డి, ఎన్‌వైకే అకౌంట్స్ ఆఫీసర్, చిత్తూరు



పి.రవీంద్రనాథ్ రెడ్డి, పీపీ, జిల్లా కోర్టు - హిమబిందు, ఏపీపీ, జిల్లా కోర్టు - శైలజ, ఏపీపీ గ్రేడ్-2, జిల్లా కోర్టు - రాజేంద్రన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ, సదుం - లక్ష్మీతేజ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, చిత్తూరు - లక్ష్మీసుధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, చిత్తూరు - అనిత, పీఆర్ డీఈఈ, చిత్తూరు - వెంకటరమణ, పీఆర్ డీఈఈ, చౌడేపల్లె - పి.గోవర్ధన్‌కృష్ణ, పీఆర్ డీఈఈ, పూతలపట్టు - సుజాత, ఏఈఈ, ఆర్&బీ ఎస్ఈ, చిత్తూరు సర్కిల్



అబ్దుల్ రసూల్, ఆర్&బీ ఎస్ఈ ఆఫీస్ ఏటీవో చిత్తూరు సర్కిల్ - విజయ్‌కుమార్, సెబ్ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు అర్బన్ - సుబ్రహ్మణ్యం, ట్రాన్స్‌కో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు - ధరణీధర్, ట్రాన్స్‌కో విజిలెన్స్ ఎస్ఐ, చిత్తూరు - ఖాదర్‌బాషా, ఎంపీడీవో, కుప్పం - రవిశంకర్ రెడ్డి, గుడిపాల సీఐ - విష్ణు రఘువీర్, డీఎస్పీ, ఎస్సీ,ఎస్టీ సెల్ - ఎం.రాజగోపాల్‌రెడ్డి, ఎస్డీపీవో, చిత్తూరు - ఎస్.ఇలియాజ్ బాషా, డీఎస్పీ, ఏఆర్, చిత్తూరు - నిత్యబాబు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు



కె.ఉలసయ్య, చిత్తూరు టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ - ఎం.మనోహర్, ఎస్టీ ఇన్‌స్పెక్టర్, చిత్తూరు - శ్రీనివాసులు, సీఐ, కల్లూరు - రవిశంకర్‌రెడ్డి, చిత్తూరు రూరల్, వెస్ట్ సీఐ - జి.భాస్కర్, ఏఆర్ ఆర్ఐ, చిత్తూరు - సతీష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్, ఫింగర్ ప్రింట్స్, చిత్తూరు - అనిల్ కుమార్, ఎస్ఐ, ఎస్టీ చిత్తూరు - రామ్మోహన్, ఎస్ఐ, కాణిపాకం -మల్లికార్జున, ఎస్ఐ, బంగారుపాళ్యం - ఎం.కె.ప్రవీణ్, ఎస్ఐ, కుప్పం అర్బన్



గురుభరత్, ఎస్ఐ, కమ్యూనికేషన్, చిత్తూరు - బి.సత్యనారాయణ, విద్యాశాఖ సూపరింటెండెంట్ - సుకృత, జూనియర్ అసిస్టెంట్ - వి.ఎస్.మధు, సీనియర్ అసిస్టెంట్ - ఎస్.జయప్రకాష్, ఎంఐఎస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ - బి.చైతన్య, సీనియర్ అసిస్టెంట్ - హేమాద్రిరాజు, డీటీ, కలెక్టరేట్ - శ్రీనివాసమూర్తి, డీటీ, కలెక్టరేట్ - యోగేష్ రెడ్డి, కలెక్టర్ సీసీ - జనార్దన్, కలెక్టరేట్ వైర్‌లెస్ విభాగ అధికారి



ఆర్.ప్రకాష్, ఓఎస్, డీఆర్వోస్ పేషీ - బి.పి.నరసింహన్, ఏఆర్, సహకారశాఖ, పుంగనూరు - ఎన్వీ హరికృష్ణ, సహకారశాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్, ఎస్డీవోపీ - మౌనిక, జూనియర్ అసిస్టెంట్, చిత్తూరు డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీస్ - వెంకటేశులు, ఐ&పీఆర్ - కె.రూపేష్, ఐ&పీఆర్ - ఎన్.జగ్జీవన్, ఐ&పీఆర్ - ఎం.గోపాల్‌క్రిష్ణ వర్మ, మేనేజర్, చిత్తూరు కార్పొరేషన్ - వై.లోకేష్, ఏఈ, కార్పొరేషన్ - టి.రవిరెడ్డి, ఆర్వో, కార్పొరేషన్



టి.సౌందర్‌రాజన్, ఏఎస్వో, చిత్తూరు - ఎం.మురుగేష్, సూపరింటెండెంట్, సాంఘిక సంక్షేమశాఖ - శివకిరణ్, ఎస్టీవో, చిత్తూరు - రవికుమార్, ఎస్టీవో, చిత్తూరు - పి.మురళి, ఖజానాశాఖ ఎస్ఏ, కలెక్టరేట్



వ్యవసాయ శకటానికి ప్రథమ బహుమతి అందుకుంటున్న అధికారులు





ద్వితీయ బహుమతి పొందిన వైద్య ఆరోగ్య శాఖ శకటం





తృతీయ బహుమతి పొందిన విద్యాశాఖ శకటం

వ్యవసాయ శకటానికి ప్రథమ బహుమతి

చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 15: జిల్లా ప్రగతి చాటిచెప్పేలా వివిధ ప్రభుత్వ శాఖలు తయారుచేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా గురువారం చిత్తూరులోని పోలీసు పరేడ్ మైదానంలో పోలీసు, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, నగరపాలక సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ), విద్యాశాఖ, గృహనిర్మాణ సంస్థ, పౌరసరఫరాల శాఖలచే శకటాల ప్రదర్శన జరిగింది. వీటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా వ్యవసాయ.. వైద్య ఆరోగ్య శాఖ.. విద్యాశాఖ శకటాలు గెలుచుకున్నాయి. వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ, వైద్యఆరోగ్యశాఖ అధికారిణి ఒ.ప్రభావతి, డీఈవో దేవరాజ్, ఆయా శాఖల ఉద్యోగులకు మంత్రి సత్యకుమార్ జ్ఞాపికలను అందజేశారు.

మెగా చెక్కుల పంపిణీ



డీఆర్డీఏ ద్వారా స్త్రీనిధి కింది బ్యాంకు లింకేజి రూపంలో 9197 మంది లబ్ధిదారులకు రూ.61.25 కోట్ల మెగా చెక్కును మంత్రి సత్యకుమార్ యాదవ్ పంపిణీ చేశారు. మెప్మా సంస్థచే 5376 మంది లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ రూపేణ రూ.673.54 కోట్ల మెగా చెక్‌ను మహిళలకు అందజేశారు. ఉద్యానశాఖ ద్వారా మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ కింద రూ.88 లక్షలతో 257 పవర్ టిల్లర్లు, మినీ ట్రాక్టర్లు, స్ప్రేయర్ల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. డీఆర్డీఏ పీడీ తులసి, ఆయా శాఖల అధికారులు, ఎస్‌హెచ్‌జీ గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

డాక్టర్ల రక్షణకు కఠిన చట్టాలను అమలుచేస్తాం

● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



తిరుపతి(వైద్యం), ఆగస్టు 15: కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో జరిగిన జూనియర్ డాక్టరు హత్యాచారం బాధాకరమని, ఇటువంటి ఘటనలు ఎక్కడా జరగకుండా చర్యలు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.జూనియర్ డాక్టరుపై హత్యాచారానికి నిరసనగా స్విమ్స్‌లోని ఆర్‌డీఎస్ఏ(రెసిడెంట్ డాక్టర్ల స్టూడెంట్ అసోసియేషన్) డాక్టర్లు రెండు రోజులుగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే వారు గురువారం స్విమ్స్ అత్యవసర విభాగం ముందు వైద్యులకు రక్షణ చర్యలు కల్పించాలని నినాదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి స్విమ్స్‌కు చేరుకొని వారితో మాట్లాడారు. డాక్టర్ల రక్షణకు గతంలో తీసుకువచ్చిన చట్టాలను కఠినంగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు.అంతవరకు ఓపికతో ఉండి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డాక్టర్లు వారి విధులను నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీకుమార్, డీఎంహెచ్‌వో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సిద్ధ్యతా స్థూపం వద్ద వేడుకలు



రామకుప్పం, ఆగస్టు 15: రామకుప్పం మండలం బందార్లపల్లెలోని స్వాతంత్ర్య సిద్ధ్యతా స్థూపం వద్ద గురవారం టీడీపీ, బీజేపీ నేతలు స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా గ్రామంలో ఈ స్థూపాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ స్థూపానికి మువన్నెలను అద్ది, గాంధీ విగ్రహానికి పూజలు చేశారు. ఆ తర్వాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఆనందరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మునిరెడ్డి, వెంకటేష్, బాబు, రఫీ, సలాం తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో మహేష్ కుటుంబం



శ్రీకాళహస్తి, ఆగస్టు 15 : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం ప్రముఖ సినీహీరో మహేష్‌బాబు సతీమణి నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితార దర్శించుకున్నారు. అనంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాయచోటి పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో మంత్రి నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులు



మంత్రి రాంప్రసాద్ రెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ, డీఆర్‌ఓ | అనిల్‌కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి | టి.భరత్‌కుమార్‌రెడ్డి, సమాచార శాఖాధికారి | నాగభూషణం కలెక్టరేట్ ఏఓ | మునిస్వామి, జిల్లా రిజిస్ట్రార్ | పురుషోత్తం, డీపీఆర్‌ఓ | జయరామయ్య, జిల్లా డ్రగ్ కంట్రోలర్ | కె.విశ్వనాథ్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి | భరత్‌చౌహాన్, జిల్లా రవాణాధికారి | దయాకర్‌రెడ్డి, ఎస్‌ఈ, పీఆర్ | ప్రసన్నకుమార్, ఎస్‌ఈ, ఆర్‌డబ్ల్యుఎస్ | శివప్రకాశ్‌రెడ్డి, డీఈఓ | హరిక్రిష్ణ, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి



ధనలక్ష్మి, డీపీఓ | సహదేవరెడ్డి, ఎస్‌ఈ, ఆర్అండ్‌బీ | త్యాగరాజు, ఏడీ, మార్కెటింగ్ | శివకుమార్, సమాచార శాఖ | వెంకటేశ్వరరెడ్డి, పీడీ, ఏపీఎంఐపీ | డేవిడ్ సుకుమార్, | మద్దిలేటి, పీడీ, డ్వామా | రంగస్వామి, ఆర్డీఓ, రాయచోటి | వివేక్, జిల్లా ఫారెస్ట్ అధికారి | వెంకటేశ్వర్లు, ఏడీ, సీపీఓ | పి.నరసింహ, సూపరింటెండెంట్ | శివసాయి గణేశ్, జూనియర్ అసిస్టెంట్ | కలందర్, కలెక్టర్ సీసీ | రాజేంద్రరాజు, కలెక్టర్ సీసీ



రాయచోటిలో స్టాల్స్ పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

మువ్వన్నెల జెండా రెపరెపలు



మదనపల్లెలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్



మదనపల్లె జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



నిమ్మనపల్లె ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీవో రమేష్



పీలేరులో భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



బీకొత్తకోట బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు



కలికిరి సైనిక్ స్కూల్లో విద్యార్థుల విన్యాసాలు



మదనపల్లెలో భరతమాత చిత్రపటం పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



పీటీఎం రఘునాథపురం సచివాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఉద్యోగులు



పీలేరు నాలుగు రోడ్ల కూడలిలో విన్యాసాలు చేస్తున్న వీఎస్ఎన్ సిద్దార్థ విద్యార్థులు



ములకలచెరువులో జరిగిన ర్యాలీలో పాల్గొన్న టీడీపీ నేత జయచంద్రారెడ్డి

మదనపల్లె టౌన్/అర్బన్, ఆగస్టు 15:స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాడవాడ లా జాతీయ జెండాలు రెపరెపలాడాయి. గురువారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్థానిక ఇండియన్ యూనియన్ క్లబ్, జడ్పీహైస్కూల్, బీటీ కళాశాల, విజయభారతిహైస్కూల్, నక్కలదిన్నె మదరసా, మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, సర్వజన బోధనాస్పత్రి వద్ద జాతీయ పతాకాలను ఎగుర వేసి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సర్వజనబోధనాస్పత్రి సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. స్థానిక సబ్‌కలెక్టరేట్‌లోని గాంధీజీ విగ్రహానికి సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ పూజలు నిర్వహించారు.

అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి, విద్యార్థులకు స్వీట్లు పంచి, ప్రసంగించారు. డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ కొండయ్యనాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మదనపల్లె తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె. ఖాజాబీ, సర్వేయర్ సుబ్రహ్మణ్యం, ఆర్‌ఐ రెడ్డెప్ప, వీర్వోలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఆర్టీసీ బస్టాండ్‌లో వన్ టూ డిపోల మేనేజర్ మూరే వెంకట రమణారెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. మదనపల్లె వన్, టూ, తాలుకా పోలీసు స్టేషన్లలో సీఐలు చాంద్‌బాషా, రామచంద్ర, ఎన్ శేఖర్ ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు బండి ఆనంద్ ఆధ్వర్యంలో గురువారం భరతమాత చిత్రపటంతో పురవీధులో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజు, వరుణ్, రెడ్డిశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్ర, వాసు, షఫీ పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ నాయకుడు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని 137 ప్రభుత్వ ప్రాథమిక, జడ్పీ హైస్కూళ్లలో స్కూల్‌మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్లు జాతీయ పతాకాన్ని ఎగుర వేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక మాయాబజార్‌లోని వివేకానంద మున్సిపల్ హైస్కూల్లో ముఖ్య అతిథిగా కోఆప్షన్ సభ్యుడు, టీడీపీ బీసీ రాష్ట్ర నాయకుడు మోడెం సిద్దప్ప పాల్గొని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ బి.అంజలి, ఉపాధ్యాయులు పురం వెంకట రమణ, ఖాజ,జ్యోతి పార్వతి పాల్గొన్నారు. స్థానిక వెలుగు వృద్దాశ్రమంలో వైశ్యాబ్యాంకు రిటైర్డ్ ఉద్యోగి, టీడీపీ నాయకుడు రమణ ఆధ్వర్యంలో వృద్దులకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. సీటీఎం జడ్పీ హైస్కూల్లో సర్పంచ్ ఆనందపార్థసారథి, ఎస్ఎంసీ చైర్మన్ జెండా ఎగురవేశారు. కురవంక సచివాలయం వద్ద సర్పంచ్ చిప్పిలి చలపతి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, విద్యార్థులు, సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు.

తంబళ్లపల్లెలో: తంబళ్లపల్లె మండలంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక సివిల్ కోర్టులో న్యాయాధికారి ఉమర్‌ఫరూక్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు హరిప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ శివకుమార్, ఎంఆర్సీలో ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయడు, ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి వెంకట్రామయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనసూయమ్మ త్రివర్ణ పతాకం ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఆయా పాఠశాలల్లో పాఠశాల కమిటీ చైర్మన్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్దమ్మ, సోముశేఖర్, పురుషోత్తం, ఉత్తమ్‌రెడ్డి, రామచంద్ర, శేఖర, గంగులరెడ్డి, జనసేన మురళి, గంగరాజు, శివకుమార్, స్వామిరెడ్డి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో: పెద్దతిప్పసముద్రం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీరాములు నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలాజీ, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ ఉత్తన్న, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ఎస్దానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ నరసింహుడు, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ శివకుమారిలు జాతీయ జెండాను ఎగురవేశారు. కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 వ సంవత్రంలో 10 తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాదించిన ముగ్గురు విద్యార్థులకు రూ 10 వేల చొప్పున నగుదు బహుమతిని జనసేన నాయకుడు అనిల్ అందించారు.

నిమ్మనపల్లిలో: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు. ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకులను ఘనంగా నిర్వహిచారు. ఈ సంధర్బంగా తహసీల్దార్ ధనంజయులు, ఎంపీడీవో రమేష్, సింగల్‌విండో సీఈవో హ రినాధరెడ్డి వారి కార్యాలయాల్లో జాతీయ జండాను ఎగురవేశారు. రాచవేటివారిపల్లి గ్రామ పంచాయతిలోని ప్రభుత్వ పాఠశాలలో టీడీపీ నేత ఆర్జే వెంకటేష్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంఈవో-1 పద్మావతి, ఏంఈవో-2 నారాయణలు పాల్గొన్నారు.

పీలేరులో: పీలేరు మండల ప్రజలుస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం అట్టహాసంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, మాజీ సైనికుల కార్యాలయం, ఆర్టీసీ డిపో, స్వచ్ఛంద సంస్థల కార్యాల యాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పీలేరులోని కోర్టుల ప్రాంగణంలో 11వ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, రెవెన్యూ కార్యాల యంలో తహసీల్దారు భీమేశ్వర రావు, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, అర్బన్ పోలీసు కార్యాలయంలో ఎస్‌ఐ మల్లిఖార్జునరెడ్డి, ఆర్టీసీ డిపో ఆవరణలో డీఎం బండ్ల కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. వీఎస్ఎన్ సిద్దార్థ విద్యాసంస్థల విద్యార్థులు పిరమిడ్ విన్యాసాలు ప్రదర్శించారు. 60 అడుగుల జాతీయ జెండాతో సాధన స్కూల్ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పలు ప్రజాసంఘాల నేతలు అంబేడ్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని జాతీయ జెండాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాళ్లు డాక్టర్ సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, కరస్పాండెంట్లు మాధవి, ఉమారమాదేవి, రమణారెడ్డి, నాయకులు బలరాం, జమీలా బేగం, రసూల్, సురేంద్ర, లక్ష్మయ్య, తౌఫిక్, అనిల్, అశోక్, అర్చకులు చంద్రశేఖర్ శర్మ, టీడీపీ నాయకులు కోటపల్లె బాబు, పురం రామ్మూర్తి, స్పోర్ట్స్ మల్లి, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో: వాల్మీకిపురం మండలం వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి గురుఅరవింద్ న్యాయవాదులు, సిబ్బందితో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పాలిలేటి, మండల పరిషత్‌లో ఎంపీడీవో మనోహరరాజు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ పులి శేఖర్, ఎస్‌ఐ నాగేశ్వర్‌రావ్, జాతీయ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. మండలంలోని గండబోయనపల్లె ప్రభుత్వ ఉన్న పాఠశాలలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు టీడీపీ సీనియర్ నాయకుడు సత్యనారాయణరెడ్డి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమాలలో టీడీపీ నాయకులు, పాఠశాల కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

కురబలకోటలో: కురబలకోట మండలంలో 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీధర్, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో ద్వారకనాథ్, ముదివేడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ దిలీప్‌కుమార్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ విజయభాస్కర్ చౌదరి, గోల్డెన్ వ్యాలీలో కరెస్పాండెంట్ ఎన్‌వీ రమణారెడ్డి, విశ్వం ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలో చైర్మన్ విశ్వం ప్రభాకర్‌రెడ్డి, జెండాను ఎగుర వేశారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్ పాల్గొన్నాడు.

ములకలచెరువులో: మండలంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ప్రదీప్‌కుమార్, జడ్పీ హైస్కూల్‌లో తంబళ్లపల్లె నియోజక వర్గ టీడీపీ నేత దాసరిపల్లె జయచంద్రారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సీడు మల్లికార్జున నాయుడు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ మధు, ఎస్‌ఐ గాయత్రి, సచివాలయలంలో టీడీపీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధా, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు చెన్నకిష్టా తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

బి.కొత్తకోటలో: బి.కొత్తకోట నగరపంచాయతీ తో పాటు, మండల వ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో జాతీయపతాకాన్ని ఎగురవేశారు. నగరపంచాయతీ కార్యాలయంలో కమిషనర్ పీఆర్ మనోహర్, తహశీల్దార్ కార్యాలయంలో డీటీ అన్సారీ, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సూర్యనారాయణ, బాలికల జడ్పీహైస్కూల్‌లో నియోజకవర్గ టీడీపీ పోల్ కన్వీనర్ కుడుం శ్రీనివాసులు, జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో 125 మీటర్ల జాతీయ పతాకాన్ని ఊరేగించారు. కార్యక్రమాలలో నాయకులు మల్లికార్జున నాయుడు, నారాయణస్వామిరెడ్డి, కనకంటి ప్రసాద్, యండీ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో: స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు, అధికారులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశులు జాతీయ జెండాను ఎగురువేశారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల్లో జాతీయ జెండాను ఎగురు వేసి గౌరవవందనం చేశారు. అనంతరం విద్యార్థులు బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలకడలో:మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాసులు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ జయభారతి, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో జాతీయ జెండాను ఎగురువేసి గౌరవవందనం చేశారు. అలాగే కోన హైస్కూల్ హెచ్‌ఎం.చెంగల్‌రాయులు ఆధ్వర్యంలో 220 అడుగుల జాతీయ జెండాతో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కలకడలో టీడీపీ మైనారిటీ ఇనాయతుల్లా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా పలువురు యువకులు రక్తదానం చేశారు. .

కలికిరిలో: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలికిరి మండల కార్యాలయంలో మండల వైస్ ఎంపీపీ రెడ్డివారి గాయత్రి గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక పోలీసు స్టేషను వద్ద సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏఎస్‌ఐలు మధుసూదనాచారి, మహబూబ్ బాషా, హెచ్‌సీలు మదనమోహన్ రెడ్డి, కొండప్ప, మనోహర్ ఇతర పోలీసు సిబ్బంది హాజరయ్యారు. జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీలో ప్రిన్సిపాల్ వెంకటేశర రావు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అంజలీ దేవి జెండా ఎగురవేశారు. మండలంలోని పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల వద్ద సర్పంచులు, ప్రజాప్రతినిధులు జెండాను ఆవిష్కరించారు.

రామసముద్రంలో: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలపైన మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నిర్మలాదేవి, ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ రమణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ చంద్రశేఖర్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో మోహన్‌కుమార్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో హేమలత, పాఠశాలల హెచ్‌ఎంలు జాతీయ జెండా ఆవిష్కరించారు. పంచాయతీలలో సర్పంచ్‌లు జెండాను ఆవిష్కరించారు.

పెద్దమండ్యంలో: పెద్దమండ్యంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సయ్యద్ అహ్మద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పూర్ణచంద్రిక రమేష్ జాతీయ జెం డాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పెద్దమండ్యం, వెలిగల్లు, కలిచెర్ల గ్రామాలలో విద్యార్థుల జాతీయ జెండాతో ర్యాలీ చేశారు.

రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి

●మరో ఇద్దరికి తీవ్రగాయాలు

మదనపల్లె అర్బన్, ఆగస్టు 15:మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లె సమీపంలో అనంపురం- చైన్నై జాతీయ రహదారిలో గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. నీరుగట్టువారిపల్లె గెజ్జలకుంటకు చెందిన వెంకటరమణ కుమారుడు నరసింహులు (27), కురబల కోట మండలం సర్కారుతోపు బండపల్లెకు చెంది న దినేష్ (20), తిరుమలప్ప(24)లు ద్విచక్రవాహనంలో వెళుతుండగా వెనుకవైపు నుంచి వచ్చిన లారీ ఢీ కొట్టడంతో బైక్‌పైన ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే జిల్లా అస్పత్రికి తరలించగా నరసింహులు మృతి చెందగా మిగిలిన ఇద్దరికి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలి పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సీఐ చాంద్‌బాషా తెలిపారు. కాగా మృతుడు నరసింహులుకు భార్య ఇద్దరు పిల్లలున్నారు. వారు ముగ్గురు కుర బలకోట మండలం సర్కారుతోపు, నంది రెడ్డిగారిపల్లె వద్ద ఇటుకుల బట్టీలో కార్మికులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

విద్యాజ్యోతి స్కాలర్‌షిప్‌లు పంపిణీ

పీలేరు, ఆగస్టు 15: చదువుల్లో రాణిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తమ బ్యాంకు ద్వారా విద్యాజ్యోతి పేరిట స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు పీలేరులోని కెనరా బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బాగంగా గురువారం ఆయన విద్యాజ్యోతి సాల్కర్‌షిప్‌లకు ఎంపికైన పీలేరు మెయిన్ స్కూల్ విద్యార్థులకు ఎంఈవో లోకేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. అదే విధంగా మేళ్లచెరువులోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానికులు గంగయ్య దంపతులు రూ.15 వేలు విలువజేసే స్టేషనరీ సామాగ్రి వితరణగా అందజేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో పాఠశాల హెచ్‌ఎంలు సురేంద్రనాథరెడ్డి, సురేంద్ర, ఉపాధ్యాయులు ప్యారూఖాన్, బ్యాంకు సిబ్బంది అశోక్ కుమార్, శ్రీకాంత్ నాయక్, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలల నిరసన



నల్లబ్యాడ్జీలతో మాలమహానాడు నాయకుల నిరసన

మదనపల్లె అర్బన్, ఆగస్టు15: ఏబీసీడీ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాల మహానాడు నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమాల సుదర్శనం మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ ఎస్సీవర్గీకరణ చేయడం బాధాకరమన్నారు. ఏబీసీడీ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాల్లో మాలలు వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర రాయలసీమ జనరల్ కార్యదర్శి యమాల చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గుండా మనోహర్, డివిజన్ అధికార ప్రతినిధి మల్లెల మోహన్, కందూరు లక్ష్మీపతి, మోహన్, కొప్పల వెంకటరమణ, అప్పయ్య, సీటీఎం రమణ, గంగురాజు, భాస్కర్, బీసీ నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌కు కుర్చీలు వితరణ

మదనపల్లె అర్బన్, ఆగస్టు 15:స్థానిక వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పుంగనూరువాండ్లపల్లె మండల పరిషత్ ప్రాథమికోతన్నత పాఠశాలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం వాసవీక్లబ్ సభ్యులు కుర్చీలను వితరణ చేశారు. ఈకార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ ఎస్ పులిరాజాఆనంద్, ఆర్ లక్ష్మీపతి, ఏవి శివకుమార్, మదనపల్లె అధ్యక్షుడు అక్కిశెట్టి శ్రీనాథ్, కార్యదర్శి పొనగంటి అమరనాథ్, ట్రేజరర్లు రెడ్డిలక్ష్మీదీపక్, వాసవీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా వాడాలి

మదనపల్లె అర్బన్, ఆగస్టు 15: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలంటూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ ఆదేశాల మేరకు గురువారం వాహనదారులకు వన్‌టౌన్ సీఐ చాంద్‌బాషా అవగాహన కల్పించారు. స్థానిక బెంగళూరు రోడ్డులో వెళ్లుతున్న ద్విచక్రవాహనదారులను ఆపి హెల్మెట్ వాడాలని, వాడకపోతే కలిగే అనర్థాలను వారికి వివరించారు. హెల్మెట్ లేని వాహనదారులకు వెంటనే హెల్మెట్ కొనుగోలు చేయించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కలికిరిలో ముగ్గురికి పురస్కారాలు

కలికిరి, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలో ముగ్గురు పురస్కారాలు దక్కించుకున్నారు. కలికిరి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అపర్ణకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలోకలెక్టర్ శ్రీధర్ సమక్షంలో మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి నుంచి ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కలికిరి-3 వీఆర్వో విశ్వనాథ్ జిల్లా కలెక్టరు శ్రీధర్ నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. అదే విధంగా చీకటిపల్లెకు చెందిన మరో వీఆర్వో నరేష్‌కు ప్రశంసా పత్రం అందజేశారు.

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

తంబళ్లపల్లె, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వారికి ఆయా శాఖల అధికారులు ప్రశంసాపత్రాలు ప్రధానం చేశారు. విద్యుత్ శాఖలో పంచాలమర్రి లైన్‌మెన్ చెన్నారి శంకర ఏపీఎస్పీడీసీఎల్ తిరుపతి సర్కిల్ ఎస్ఈ సురేంద్రనాయుడు నుంచి ప్రశంసాపత్రం, షీల్డును అందుకున్నారు. అలాగే, తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రిలో వారి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఐసీటీసీ కౌన్సిలర్ చంద్రమోహన్, హెడ్‌నర్సులు గ్లోరీ, రాధ, ల్యాబ్ టెక్నిషియన్ సుబహాన్, శ్యామల, ఆఫీస్ సబార్డినేట్ ఆర్.మహేష్, సెక్యూరిటీ సిబ్బంది కే.మహేష్, జీడీఏ రియాజ్, పోస్టుమార్టం అసిస్టెంట్ చంద్రకళ, పారిశుద్ధ్య సిబ్బంది ఆదెమ్మలు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి వెంకట్రామయ్య నుంచి ప్రశంసాపత్రాలు, షీల్డ్‌లు అందుకున్నారు.

నిమ్మనపల్లిలో: స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా నిమ్మనపల్లిలో ఎస్‌ఐ లోకేష్‌రెడ్డికి రవాణా, యువజన క్రీడల శాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఉత్తమ సేవలకు గాను ప్రశంశాపత్రం అందించారు. హెడ్‌కానిస్టేబుల్ రమేష్‌కు కూడా ఉత్తమసేవలకుగాను ప్రశంసాపత్రం అందుకున్నారు. వారిని సహచర సిబ్బంది అభినందిచారు.

ఘనంగా సుధాకర్‌నాయుడు జన్మదిన వేడుకలు



జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న టీడీపీ సమన్వయకర్త సుధాకర్‌నాయుడు

మదనపల్లె టౌన్, ఆగస్టు 15: మదనపల్లె టీడీపీ సమన్వయ కర్త, ఇండియన్ యూనియన్ క్లబ్ ఉపాధ్యక్షుడు మార్పూరి సుధాకర్‌నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సొసైటీకాలనిలోని సుధాకర్‌నా యుడు నివాసంలో పెద్దసంఖ్యలో టీడీపీ నాయకులు వెళ్లి సుధాకర్‌నాయు డుకు శాలువ కప్పి, పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే షాజహాన్ బాషా కూడా సుధాకర్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేసి టీడీపీ నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పఠాన్‌ఖాదర్ ఖాన్, దొరస్వామినా యుడు, మహబూబ్‌ఖాన్, రఘు, విజయ్, పూలమురళి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ చైర్మన్‌కు ఘనసన్మానం

పీలేరు, ఆగస్టు 15: పీలేరులోని కోటపల్లె జడ్పీ బాలికోన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పి.ఆంజనేయులు(స్టోర్ ఆంజి)ను గురువారం స్థానిక టీడీపీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పురం రామ్మూర్తి, వైన్స్ ఖాదర్, పఠాన్ మౌలా, సూరి, బాబ్జీ, అశోక్, నాగేంద్ర, హరి, రెడ్డిహరీశ్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

మినీ గోకులాలకు దరఖాస్తులు

పెద్దమండ్యం, ఆగస్టు 15: మినీ గోకులాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల వైద్యాధికారులు విక్రమ్‌రెడ్డి, ఉస్మాన్‌లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుంచి గోకులం, గొర్రెలు, నాటుకోళ్ళ షెడ్ల నిర్మాణాల కొరకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి నిధులతో ఆవుల షెడ్లకు 90 శాతం రాయితీ, గొర్రెలు, కోళ్ల షెడ్లకు 70 శాతం రాయితీతో షెడ్లు మంజూరు జరుగుతుందన్నారు. ఆసక్తి గల రైతులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఉపాధి హామీ కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం, భూమి 1బీ, కుల ధృవీకరణ పత్రం, ఫొటోలతో దరఖాస్తు ఇవ్వాలన్నారు. వివరాల కొరకు రైతులు పశు వైద్యశాల, గ్రామ సచివాయలంలో సంప్రదించాలన్నారు.